ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను


అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 348 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 26 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

**మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు**
**మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు**



**హైదరాబాద్, మార్చి 25 (ప్రభాత ఉదయం):** ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్లు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అట్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం

..మిగతా 2లో




## ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

**ఏడాదయినా కార్యరూపం దాల్చని పథకం**

**హైదరాబాద్, మార్చి 25 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది కింద ప్రకటించారు. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కెసిఆర్, రేవంత ప్రకటించినా ఇద్దరూ మాటతప్పారు. గతేడాది జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయనా అన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఏడాది గడిచింది. దీనిపై అడుగు ముందుకు పడలేదు. కనీసం చర్చ లేదు. ఎక్కడా కార్యాచరణ కానరావడం లేదు.

## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం



**మహబూబ్‌నగర్, మార్చి 25 (ప్రభాత ఉదయం):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.



## ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్

**ముగ్గురు మావోల హతం**

**హైదరాబాద్, మార్చి 25 (ప్రభాత ఉదయం):** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులను మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... యాంటీ మావోయిస్ట్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు దంతెవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవిలో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో కాల్పులు జరిపారు. మావోయిస్టులకు, భద్రతా దళాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు- తుపాకులను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు- పోలీసులు తెలిపారు. ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు.కాగా, ఈ నెల 20వ తేదీన బీజాపూర్, కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే.

## తప్పుడు లెక్కలపై నిలదీత


**మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్**


**హైదరాబాద్, మార్చి 25 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.



## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

**గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం**
**విచారణ ఏప్రిల్ 2కు వాయిదా**





## జమిలి ఎన్నికల జేపీసీ గడువు పొడిగింపు

**లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం**

**న్యూఢిల్లీ, మార్చి 25 (ప్రభాత ఉదయం):** ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాద నను లోక్‌సభ మంగళవారం ఆమోదిం చింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు- 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు- ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు-చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు హెచ్చింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీ-లో చేరుస్తున్నట్లు- లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు.




ఆశా వర్కర్స్‌ల అక్రమ అరెస్ట్‌లను నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన

## ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని అసెంబ్లీలో చర్చించాలి

### సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

కూకట్‌పల్లి, మార్చి 25 (ప్రభాత ఉదయం) కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆశాల అక్రమ అరెస్ట్ లను నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో మంగళవారం నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ 24న చలో కోఠి కమిషనరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఆశా వర్కర్ లను రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్బంధంలో అరెస్ట్ లు చేసిన వేలాది మంది ఆశాలు కోఠికి వస్తే ధర్నా జరగకుండా అక్రమ అరెస్ట్ లు చేయడం మగ పోలీస్ లు మహిళా ఆశాల ను అరెస్ట్ లు చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ. 18లు ఇవ్వాలని, అదే విధంగా ఈఎస్ఐ, పీఎఫ్ లను అమలు చేయాలని, మట్టి ఖర్చులకు రూ. 50వేలు, మరియు రిటైర్మెంట్ బెన్ఫిట్ లు తదితర వంటి విషయాలపై అసెంబ్లీ లో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ లీడర్ లు అనిత, సబియా, ఆశాలు భాగ్యలక్ష్మి, అపర్ణ, రేణుక, పద్మమ్మ, దీప్తి, లలిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహానికి నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డుకు శంకుస్థాపన

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, మార్చి 25 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజక వర్గంలోని దయార్ గూడ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి సింగూర్ పాండు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న షెడ్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలసి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షెడ్ ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దయార్ గూడ అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

**న్యూఢిల్లీ, మార్చి 25 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ- చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ-సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రి÷-లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ-సులు ఎటు-వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు-బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన వీధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగి పోయిందని తెలిపారు.

## శ్రీజోగులాంబ దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలి: జిల్లా కలెక్టర్ సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి25(ప్రభాత ఉదయం)జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం, ఆలంపూర్ యొక్క ఆధ్యాత్మిక/యాత్రా అవసరాలు, స్థిరమైన పర్యాటకాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రధాన ప్రణాళికపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కొరకు ఏర్పాటైన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలంపూర్ పునరుద్ధరణ ప్రణాళికను ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆలంపూర్ తెలంగాణలో ఏకైక శక్తిపీఠంగా ఉన్నందున, దీని ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని దేవాలయ అభివృద్ధితో పాటు పర్యాటక అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు,ఆలయ పరిసరాల అభివృద్ధి, మరియు సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రసాద్ పథకం భవనానికి నీటి సరఫర కోసం మున్సిపల్ కమిషనర్, ఇంట్రా ఈ.ఈ,పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు నది నుంచి నీటి శుద్ధి విషయంపై ఫీల్డ్ విజిట్ నిర్వహించి,15 రోజుల్లో వ్యయ అంచనాలను సమర్పించాలన్నారు. ప్రసాద్ పథకం భవనాన్ని టూరిజం శాఖ అధికారులు వెంటనే దేవదాయ శాఖకు అప్పగించాలని సూచించారు. దేవాలయానికి అనుసంధానించే రహదారుల అభివృద్ధికి గాంధీ జంక్షన్ నుండి ఆలయం వరకు రహదారి వివరాలు సిద్ధం చేయాలని, మురుగునీటి కాలువ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ను, భక్తులకు త్రాగునీటి సదుపాయంతో పాటు క్లాక్ రూమ్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. హైదరాబాద్-కర్నూలు నుండి ఆలంపూర్ మార్గాల్లో దిశానిర్దేశక బోర్డులు, నంది %ు% శివ చత్రువుల్లో సూచికలు ఏర్పాటు చేయాలని, అలాగే బస్టాప్, ఆటోస్టాండ్ అభివృద్ధి, సైన్‌బోర్డులు, గోడలపై పెయింటింగ్ పనుల కోసం ఫీల్డ్ విజిట్ నిర్వహించి 15 రోజుల్లో లైన్ అంచనాలను సమర్పించాలని ఆర్అండ్‌బి శాఖకు ఆదేశించారు. ప్రస్తుత పార్కింగ్ ప్రాంతంలో మొక్కలు నాటి గ్రీనరీని పెంచాలని, టాయిలెట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పర్యాటక శాఖ అధికారులకు ఆదేశించారు.ఆలయ పరిసరాల్లో శుభ్రత నిర్వహణ, పచ్చదనం పెంపొందించేందుకు వృక్షార్చన, చెట్లను నాటడం, పర్యావరణ అనుకూల అభివృద్ధి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులకు ఆదేశించారు. దేవాలయం వద్ద అభివృద్ధి పనులు చేపట్టేందుకు శాఖల వారీగా వారం రోజులలో ప్రతిపాదనలను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, అసిస్టెంట్ స్థాపతి గణేష్,ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, టెంపుల్ డిజైనర్ గోవింద హరి, ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్,డిపిఓ నాగేంద్రం, అలంపూర్ తహసీల్దార్ మంజుల,మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బిఎస్.ఈ. వనజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అదనపు ఆదాయం వ్యాపకంగా తేనెటీగల పెంపకం

### డాక్టర్ పిడిగం సైదయ్య




జ్యోతి ప్రజ్వలన చేసే కార్యక్రమం ప్రారంభిస్తున్న డాక్టర్ సైదయ్య

కొత్తకోట (మోజెర్ల), మార్చి 25(ప్రభాత ఉదయం) రైతులు తేనెటీగల పెంపకాన్ని అదనపు ఆదాయపు వ్యాపకంగా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా చేపట్టవచ్చని మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని ఉద్యాన కళాశాల వేదికగా జిల్లా స్థాయి తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో గల కూరగాయల పరిశోధన స్థానం ఆధ్వర్యంలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ఈరోజు మొదలైంది. ఈ సందర్భంగా డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ... భారతదేశంలో లభించే తేనె అత్యంత శ్రేష్టమైనదని, పోషక విలువలతో పాటు ఔషధ గుణాలు ఉండటం వల్ల ఎగుమతికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. తేనెటీగలు పెంపకం వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా ఎదిగితే రైతులకు అదనపు ఆదాయం కచ్చితంగా లభిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయానికి, పర్యావరణానికి, మానవ సమాజానికి ఎక్కువగా ఉపయోగపడి ఏకైక పరిశ్రమగా తేనెటీగల పెంపకం పేరు పొందిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో సాధించబోయే తీపి విప్లవానికి ప్రధాన భూమిక తేనెటీగల పెంపకం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనేక బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు తేనెటీగల పెంపకానికి ఆర్థిక మద్దతు ఇస్తున్నాయని, లోన్లు సైతం ఏర్పాటు చేస్తున్నందు వల్ల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని అదనపు ఆదాయం పొందాలని రైతులను కోరారు. కేవలం కుటుంబ సభ్యులతోనే తక్కువ పెట్టుబడి తో సంవత్సరం అంతా ఉపాధి తేనెటీగలు పెంపకంతో సాధ్యమవుతుందని తెలిపారు. తేనెకు ఎంతకాలమైన నిలువ ఉండే సామర్థ్యం ఉంటుందని అందువల్ల నష్టాలు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉండవని, లాభసాటి వ్యాపారానికి తేనెటీగల పెంపకం మొదటి ప్రాధాన్యత అని డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. ఇప్పటికి తేనెటీగల పెంపకంలో అనుభవం పొందిన రైతులు, పరిశ్రమల దగ్గర రైతులకు శిక్షణ ఇప్పిస్తామని శాస్త్రవేత్త డాక్టర్ బి.ఎస్. కె. నిఖిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరగాయల పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి ఎస్ కే నిఖిల్, విస్తరణ అధికారి పోతరాజు యాదయ్య, అలాగే భూత్పూర్, పెద్దమందడి, కొత్తకోట మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు సుమారు 30 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన శిక్షణ దారులు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ... ఆరు రోజుల కార్యక్రమం లో తేనెటీగల జాతులు, శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం, తేనె పట్టు నిర్వహణ, తేనె తీయుట విధానం , తేనెటీగల పెంపకం ద్వారా లభ్యమయ్యే ఉత్పత్తులు మార్కెటింగ్ మెలకువల గురించి శిక్షణ ఇస్తామని తెలిపారు.

## జమిలి ఎన్నికలతోనే దేశాభివృద్ధి సాధ్యం

### బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్




చెన్నూర్, మార్చి 25. (ప్రభాత ఉదయం): చెన్నూర్ మండలంలోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భాజపా మండలాధ్యక్షుడు బుర్ర రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, రాపర్తి వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం వల్ల దేశానికి కలిగే ప్రయోజనాలను గురించి దుర్గం అశోక్ వివరించారు. ప్రస్తుతం దేశంలో ప్రతి ఏడాది ఏదో ఒక రాష్ట్ర లేదా లోకసభకు ఎన్నికలు జరుగుతుండటంతో ఎన్నికల వ్యయం పెరుగుతోందని, ఎన్నికల కోడ్ అమలులోకి రావడం వల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యమవుతున్నాయని ఆయన తెలిపారు. ఒకే సమయంలో అన్ని ఎన్నికలు జరిగితే ప్రభుత్వ పరిపాలనలో నిరంతరం కొనసాగుతుంది. ఎన్నికల వల్ల ఏర్పడే ఆర్థిక భారం తగ్గిపోతుందని, ప్రజలకు కూడా ఈ విధానం ఎంతో సౌలభ్యంగా ఉంటుందని ఆయన వివరించారు. అలాగే, దేశ అభివృద్ధి కోసమే ఈ విధానం రూపొందించాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో దీనిపై అవగాహన పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దుర్గం అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల ఇంచార్జ్ నాగేశ్వరరావు, కోటపల్లి మండల అధ్యక్షుడు మంత్రి రామన్న, చెన్నూర్ కార్యదర్శి రాజబాబు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ కొటారి వెంకటేష్, భూత్ అధ్యక్షుడు బైరి భూమా గౌడ్, చెవ్వ రాజకుమార్, రాజారాం, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ బిల్ఎన్ఈపి 2020ని వెంటనే రద్దు చెయ్యాలి

### ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్

కూకట్‌పల్లి, మార్చి 25 (ప్రభాత ఉదయం) యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ బిల్ ఎన్ ఈ పి 2020 ని వెంటనే రద్దు చెయ్యాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ ఢిల్లీ వేదికగా బిజెపి ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అయినటువంటి యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్, ఎన్ ఈ పి 2020 రద్దు చేయడానికి, పేపర్ లీకులను ఆపి విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలని ప్రధాన డిమాండ్లతో అఖిలపక్ష విద్యార్థి సంఘాలతో ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి తెలంగాణ నుంచి గొల్ల జాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎన్ఎస్యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి కి, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి మద్దతుగా నిలిచి బిజెపి ప్రభుత్వం తెచ్చిన యూజీసీ డ్రాఫ్ట్ బిల్ నే తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో ఈ పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమానికి మన్నె జీవన్, ఎం.సాయి కిరణ్ అనూప్ ఉనియాల్, చింటూ పాల్గొన్నారు.

## క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి...

వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

# ప్రకాశ్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పండి

## బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్ మార్చి25(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో.. దమ్ముంటే ప్రజలకు చెప్పాలని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ, మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రశించారు. కాటేదాన్ లోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం మద్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ లో చేరారా...? బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నారా చె ప్పాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ లో గెలిచిన ప్రకాశ్ గౌడ్ చీకట్లో ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి పార్టీ కండువా మార్చుకున్నారని తోకల శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పార్టీ మారిన ఆయన మీడియా కు సమాదానం చెప్పాల్సి వస్తుందని. అక్కడినుంచి నేరుగా మలేషియా వెళ్లిపోయారన్నారు. ఆ తర్వాత జరిగిన జూపార్కు - ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి కూడా రాలేదని. తనకు సమాచారం లేదని దాటవేశారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నీ ఇంటికి, క్యాంపు ఆఫీసుకు కాంగ్రెస్ ఫ్లెక్సీలు వేసుకుంటున్నావు. మరి కాంగ్రెస్ సభలకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశించారు. గత ఆదివారం కాటేదాన్ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ సమావేశం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సభకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వచ్చారని ఆ సభకు కూడా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ వెళ్లలేదన్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం ఏ పార్టీలోకి వెళ్లకుండ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తల దాచుకుంటున్నాడన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో క్లారిటీ లేకుండ పోయిందన్నారు. మైనారిటీ ఓట్లతో గెలిచానని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శిఖండిలా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రకాశ్ గౌడ్ ఏ పార్టీ చెప్పకపోవడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తు నవ్వుకుంటున్నారన్నారు. ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితి తానెప్పుడు చూడలేదన్నారు. టీడీపీ ఆంధ్రపార్టీ అని బీఆర్ఎస్ లో చేరి కోట్లాది రూపాయల భూములను అమ్మెసుకున్నారన్నారు. నియోజకవర్గం ప్రజలకు త్రాగు నీరు అందించడానికే పార్టీ మారుతున్నానని చెప్పే ప్రకాశ్ గౌడ్ నేటికి కాలనీలలో నీటి సమస్యలు ఉన్న పట్టించుకోలేదన్నారు. బండ్లగూడ పద్మశ్రీ హిల్స్ లో నేటికి త్రాగునీటి సమస్యలు ఉన్నాయని తోకల శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. మొదట్లో టీడీపీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ బీఆర్ఎస్ లో ఉన్న నాయకులను ఎదగకుండ అణచివేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరి నియోజకవర్గం పరిధిలోకి వచ్చి నాయకులు ఫయీమ్, సిద్దేశ్వర్లకు ఎంఎల్సీ పదవులు రాకుండ అడ్డుకుంటున్నాడన్నారు. బీఆర్ఎస్ లో ఉన్న ఆయన కాంగ్రెస్ లోకి వెళ్లకపోతే తాను చేసిన అక్రమాలు తవ్వి తీస్తారని కాంగ్రెస్ లో చేరారన్నారు. అయితే ప్రకాశ్ గౌడ్ కు కాంగ్రెస్ లో విలువ లేకుండ పోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నదమ్ముల తో కూడా గొడవ పడ్డాడని తెలిసిందని, దీంతో ముఖ్యమంత్రి కూడా ప్రకాశ్ గౌడ్ ను దగ్గరకు రానీయడం లేదని తెలిసిందన్నారు. ప్రస్తుతం ప్రకాశ్ గౌడ్ టీడీపీ లో చేరాలని అనుకుంటున్నారన్నారు. మంత్రి పదవి ఇస్తానంటే కాంగ్రెస్ లోకి పోయానని ప్రకాశ్‌గౌడ్ చెప్పుకుంటున్నారని, మంత్రి వర్గంలో ఈయన పేరు పరిశీలనకు కూడా రాలేదని గుర్తు చేశారు. ప్రకాశ్ గౌడ్ బయటకు రా. ఏ పార్టీలో ఉన్నావో చెప్పు అని తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో మైలారేవుపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడికె జనార్ధన్, బీజేపీ దళిత మోర్చా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ జోగి రవి, పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి నవారు మురళీధర్ రెడ్డి, నాయకులు ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, పాండు యాదవ్, శ్రీకాంత్ రెడ్డి , మనోహర్ రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి ఏదీ?

### ఆరు గ్యారంటీలు అమలెప్పుడు?

### భావురావుపేట ఆదివాసి కాలనీలో కనీస సౌకర్యాలు కరువు

### నీటి సమస్యతో అల్లుడుతున్న ప్రజలు

చెన్నూర్, మార్చి 25. (ప్రభాత ఉదయం): చెన్నూరు మండలం భావురావుపేట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బోడెంకి చందు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ.. భావురావుపేట ఆదివాసి కాలనీలో ఈనాటికి కనీసం మౌలిక సదుపాయాలు మంచినీళ్లు, రోడ్లు, నాలీలు కూడా లేవని, మంచినీళ్ల కోసం పోలాలకు వెళ్లి బోర్ల నుంచి తెచ్చుకుంటున్నారు. అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో కనీసం నీళ్ళ సమస్య కూడ పరిష్కరించలేదు. ఆదివాసీలు 6 గ్యారంటీలకు ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీరు, రోడ్లు, నాలీల సమస్య పరిష్కారం చేయకపోతే ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కమిటీ సభ్యులుసామల ఉమారాణి , నాయకులు సిడం సమ్మక్క, బి.రమాదేవి, జి.బూదక్క, శంకరక్క, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



13 రోజుల బాలిక మృతి

# అనుమానస్పది స్థితిలో 13 రోజుల బాలిక మృతి

బుద్వేల్, మార్చి25(ప్రభాత ఉదయం) : అనుమానస్పద స్థితిలో 13 రోజుల బాలిక మృతి చెందిన సంఘటన ఇది. ఈ సంఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ పారిశ్రామిక వాడలో చోటు చేసుకుంది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... తమిళనాడు ప్రాం తానికి చెందిన ముదాలి మణి, ఆరోగ్య విజ్జి భార్యభర్తలు. బ్రతుకుదెరువు కోసం వీరు నగరానికి వచ్చి మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ పారిశ్రామిక వాడలో నివాసం ఉం టున్నారు. వీరికి ఒక సంవత్సరం బాబు ఉన్నాడు. 13 రోజుల క్రితం ఆరోగ్య విజ్జి ఒక ఆడ శిశువుకు జన్మనిచ్చింది. మంగళవారం ఉదయం 9గంటలకు ముదాలి మణి తాను పనిచేసే కు పెనీ కి వెళ్లాడు. ఇంట్లో ఆయన భార్య అరోగ్య విజ్జి. తల్లి ఉన్నారు. 13 రోజుల పాప ను మంచం పై పడుకోబెట్టి ఆరోగ్య విజ్జి స్నానానికి వెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ముదాలి మణి తల్లికి పాప కనిపించకపోవడంతో ఆమె కోడలి కి విషయాన్ని చెప్పింది. వెంటనే కోడలు బయటకు వచ్చి పాప కోసం వెదికారు. కొద్ది సేపటి తర్వాత పాప బాత్రూమ్లో గల బకెట్ లో తల క్రిందకు ఉండి కనిపించింది. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ పాప మరణించిందని డాకరు తెలిపారు. సమాచారం తెలుసుకున్న మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ నరేందర్ నేతృత్వంలో పోలీసులు బండ్లగూడ పారిశ్రామిక ప్రాంతానికి చేరుకుని వివరాలు సేకరిం చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### అనుమానస్పదంగా ఉంది: ఇన్స్ పెక్టర్ నరేందర్

మంచంపై పడుకోబెట్టిన 13 రోజుల బాలిక బాత్రూమ్ లోని బకెట్ లో తలక్రిందులుగా పడి ఉం డటం వెనుక ఆశ్చర్యంగా ఉంది. ఎవరో కావాలనే ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని అనుమానం కలుగుతుంది. బుధవారం సాయంత్రం నాటికి పూర్తి వివరాలు సేకరిస్తాం.

# ఎక్సైజ్ కార్యాలయంలో సీట్ చేసిన వాహనాలు నేడు వేలంపాట

### రాజేంద్రనగర్ ఉప్పరపల్లి లో గల ఎక్సైజ్ కార్యాలయంలో వేలంపాట

రాజేంద్రనగర్, మార్చి25(ప్రభాత ఉదయం) సీజ్ చేసిన వాహనాలను బుధవారం (ఈనెల 26వ తేదీ) వేలం వేస్తున్నట్లు శంషాబాద్ పొలింబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు తెలిపారు.వివిధ నేరాలలో స్వాధీనం చేసుకొన్న (8) వాహనాలను వేలం వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి (పిల్లర్ నెంబర్ 178)లో గల ఎక్సైజ్ కార్యాలయం ఆవరణలో ఈ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటిలో (7) ద్విచక) వాహనాలు (1) బోలెరో వాహనం ఉన్నాయి. వేలం పాల్గోన దలచిన వారు ఉదయం 11:30 గంటలకు చేరుకుని వేలంపాటలు పాల్గొన వచ్చున్నారు.






అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉపాద్యాయులు, విద్యార్థులు

### ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ సహకారంతో

# నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణం

బుద్వేల్, మార్చి25(ప్రభాత ఉదయం) ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రౌండ్ టేబుల్ ఇండియా చారిటబుల్ ట్రస్టు లు అత్తాపూర్ లో నాలుగు అదనపు తరగతి గదులు, బాలికలకు మూత్రశాలలు నిర్మించి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ము ందుకు రావాలన్నారు. పాఠశాల ప్రధానోపాద్యాయురాలు కె.శ్రీలత మాట్లాడుతూ, పాఠశాలలో ప్రహరీగోడ నిర్మాణం, మరికొన్ని అదనపు తరగతి గదులు అవసరం ఉన్నాయని, వాటిని కూడా నిర్మించి ఇవ్వాలన్నారు. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ప్రతినిధులు గౌరవ్. నాగలక్ష్మి లు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమ శిక్షణగా చదువుకుని మంచి ఫలితాలు సాదించాలని అప్పుడు మరిన్ని అభివృద్ధి పనులు తమ సంస్థ ద్వారా చేపట్టడానికి సిద్ధంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పోరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్, రౌండ్ టేబుల్ ఇండియా చారిటబుల్ మక్సూద్ అహ్మద్, చైతన్య, హరిత్, లోకేశ్, సీతారాం, రాజేంద్రనగర్ మండల టీఆర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, ఉపాద్యాయులు విజయ, సాయి ప్రసాదరావ, రోజారాణి, సుజాత, జ్యోతి, జాకీరాబేగం, హేమంత, రంగారెడ్డి, నాయకులు ఎం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ








### 15 మందితో ఎన్నిక

రాజేంద్రనగర్, మార్చి 25(ప్రభాత ఉదయం)పెండింగ్లోని స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే వై ప్రణయ్ డిమాండ్ చేశారు. మంగళవారంరాజేంద్రనగర్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా జె.తనిష్క్ యాదవ్, ఈ.శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ హాజరై మాట్లాడుతూ ... భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 లో కేరళలో ఏర్పడడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యల పైన అనేక పోరాటాలు చేసిందన్నారు. స్వతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం, అనే లక్ష్యాలను పెట్టుకొని పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో గత 6 యేండ్లు నుండి పెండింగ్ స్కాలర్ షిప్స్ , ఫీజు రీయంబర్స్ 8,258 కోట్లు పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.అలాగే రాష్ట్ర అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని 23,108 కోట్లు కేటాయింపు చేసినది అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు యేమాత్రం సరిపోవని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ లో గతం కంటే 0.2% మాత్రమే పెంచారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగం సమస్యల్లో పరిష్కరించాలని హెచ్చరించారు..

**రాజేంద్రనగర్ మండల్ కమిటీ**

ఉపాధ్యక్షులు డి.సంజయ్, ఆర్.కౌశిక్, జై.కిషోర్, ఏ.సంజయ్ సహాయ కార్యదర్శి డి.రాజు, ఆర్. మహేష్, ఎన్. తులసిప్రియ, జి కౌశిక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఏం. కమలేష్, ఎస్.వంశీ, జె.కార్తీక్, ఏం అనిత, కుమార్ లతో కమిటీ ఏర్పాటు చేశారు.

### అనుమతులకు మించి వేసిన స్లాబులను

# ద్వంసం చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

బుద్వేల్, మార్చి25(ప్రభాత ఉదయం): గ్రౌండ్ ప్లస్ టు భవనానికి అనుమతులు తీసుకుని రెండు అంతస్థులు అదనంగా నిర్మించడంతో గుర్తించిన రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు మ ంగళవారం అనుమతి లేకుండ వేసిన స్లాబుల ను పగులగొట్టారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... రాజేంద్రనగర్ సర్కిల్ నలందనగర్ రోడ్డు నెంబర్ 10లో ఓ నిర్మాణ దారుడు రెండం తస్థుల భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్నాడు. స్థానికంగా అతను మరో రెండంతస్థులు అదనంగా స్లాబు వేశాడు. దీనిపై ఫిర్యాదులు రావడంతో స్పందించిన డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీదర్ ల నేతృత్వంలో అదనంగా వేసిన స్లాబులకు రంధ్రాలు చేసి ద్వంసం చేశారు. అనుమతులు లేకుండ నిర్మాణాలు చేపడితే సహించేది లేదన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో సర్వే చేస్తున్నామన్నారు.



అనుమతి పొందిన దాని కంటే ఎక్కువ అంతస్తులు నిర్మించిన భవనం



స్లాబుకు రంధ్రాలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది




ఇంకుడు గుంతను పునరుద్దరిస్తున్న అదికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు

# బుద్వేల్ జలమండలి సెక్షన్ కార్యాలయంలో ఇంకుడు గుంతల పునరుద్ధరణ

బుద్వేల్, మార్చి25 (ప్రభాత ఉదయం): ప్రపంచ నీటి దినోత్సవాలను పురస్కరించుకుని మం గళవారం జలమండలి రాజేంద్రనగర్ డివిజన్ (16) పరిధిలోని బుద్వేల్ సెక్షన్ కార్యాలయం ఆవరణలో గల ఇంకుడు గుంతలను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సాయిలక్ష్మీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జోహర్ అలీ, మేనేజర్లు సాజిద్ అలీ, వినాయక్, ఖాధర్, సిద్దిఖీ శ్రావ్య, జావీద్ లు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. త్రాగునీటి వృదాగా ఖర్చు చేయవద్దన్నారు. కార్యక్రమంలో పుష్పగిరి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పుష్పలీల, యాదగిరి, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.



సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిఐటియు నాయకులు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో వైఫల్యం

### సిఐటియు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

రాజేంద్రనగర్, మార్చి 25(ప్రభాత ఉదయం) సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాటేదాన్ చౌరస్తా దగ్గర సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్ర మోహన్ హాజరై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు నిప్పు జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు చేయాలని వాళ్ళు ఎన్నిక ల మేనిఫెస్టోలో పెట్టినటువంటి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని భవన నిర్మాణ . మున్సిపాలిటీ . జిహెచ్ఎంసి ఇండస్ట్రియల్ . కాంట్రాక్టు. ఔట్సోర్సింగ్.. అంగన్వాడి. మధ్యాహ్నం . మధ్యాహ్న భోజనం. ఆశ. గ్రామపంచాయతీ. ట్రాన్స్పోర్ట్ . ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజెస్. ఏఎన్ఎం. మెడికల్ అండ్ హెల్త్. సెక్యూరిటీ గార్డ్స్. ఇలా అనేక రంగాల కార్మికులు ఎన్నిక ల సందర్భంగా ధర్నాలో నిరసనలు చేస్తున్న సందర్భంలో ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి రెడ్డి మంత్రులు ధర్నాల దగ్గరికి వచ్చి మీరు చేస్తున్నటువంటి ధర్నాలు మీరు కోరినటువంటి డిమాండ్లు సాధారణమైనది ఈ ప్రభుత్వం అమలు చేయట్లేదు అని చెప్పి అప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం పైన దుమ్మెత్తి పోశారు. అనంతరం శాసనసభ ఎన్నికలు రావడంతో ఇదే కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు సిఐటియు నాయకులను సిఐటియు కార్మికులను కలిసి మాకు మద్దతు ఇవ్వండి అని కోరగా సిఐటియు రాష్ట్ర కేంద్రం రాతపూర్వకంగా అన్ని రంగాలకు సంబంధించినటువంటి న్యాయమైన సమస్యలు వినతిపత్రం రూపంలో ఇస్తూ వీటిని చర్చించి మీరు పరిష్కారం చేసినట్లయితే మేము కార్మికులకు ఓట్లు వేయించ గలుగుతాం అని చెప్పి చెప్పడం జరిగింది ఆర్టి విషయాన్ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మొత్తం చర్చించి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు అమలు చేస్తామన్నారు కానీ ప్రభుత్వం ఏర్పడి 20 నెలల కాలం గడుస్తున్నా కార్మికుల పరిస్థితులు అర్థం చేసుకోకుండా వారి వేతనాలు వాళ్ళ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయమని నిరసనలు ధర్నాలు వస్త్రారోకలో కలెక్టర్ ఆఫీసులో ముట్టడి చేస్తుంటే ఆ ధర్నాకు వెళ్లకుండా అర్ధరాత్రి ఆడపిల్లలు అని చూడకుండా ఇంటిదగ్గర వెళ్లి అరెస్టులు చేసి వారితో పాటు కార్మిక సంఘం నాయకులు అందర్నీ తెలంగాణ రాష్ట్ర మొత్తం ఎక్కడికక్కడ నిర్బంధం గురి చేస్తూ అరెస్టులు చేస్తున్నారు ఇచ్చిన హామీలు అమలు చేయమని కోరగా ఇంత దుర్మార్గంగా వివరించడం తప్పు కాబట్టి కాంగ్రెస్ ప్రాంతం వెంటనే ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు హమాలు చేయాలి కార్మికులకు వేతనాలు వెంటనే ఇవ్వాలి అలా కాకుండా మీరు మొండిగా వ్యవహరిస్తూ ఉంటే కార్మికులు చూస్తూ ఊరుకోరు రాబోయే రోజుల్లో మీకు గుణపాఠం చెప్పే పరిస్థితులు ఏర్పడతాయి రాబోయే ఎన్నికల్లో గ్రామపంచాయతీ సర్పంచి ఎంపిటిసి మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయి ఆ ఎన్నికల్లో మేము ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు చేయకపోతే మేము ఎన్నికల్లో నిలబడమని చెప్పారు ఒకవేళ నిలబడ్డ కార్మికులు మేమందరం కలిసి మీకు బుద్ధి చెప్పే పరిస్థితులు తీసుకురాకుండా వెంటనే సమస్య పరిష్కరించాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ రామ్మోహన్రావు, జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, జిల్లా కమిటీ సభ్యులు జిఎం కుర్మయ్య,ఎల్లేష్, ఆలేటి ఎల్లయ్య, వీరయ్య, పెంటయ్య, పార్వతి నరసింహ,రాజేంద్రనగర్ నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బచ్చలకూర స్వామి, జహంగీర్, చంద్రమౌళి. లక్ష్మయ్య ,రమేష్, కృష్ణయ్య, జంగయ్య మౌలాలి తదితరులు పాల్గొన్నారు

# అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన జడ్జి గంటా కవిత దేవి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి25(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనము ఇవ్వాలని సూచించారు. జడ్జి చొరవతో ప్రభుత్వ అధికారులు స్పందించి వంటశాలను, బాత్రూమ్స్ నిర్మాణాలు జరగటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధాన ప్రహరీ గోడ , కిటికీలు ఏర్పాటు గురించి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సందర్భంగా తెలియజేశారు.





మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## అంగన్వాడి కేంద్రాలకు భవనాలు నిర్మించాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి25 (ప్రభాత ఉదయం) మల్కాజిగిరి నియోజకవర్గంలో గల అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కని కలిసి వినతి పత్రం అందజేశారు. మంగళవారం శాసనసభలో తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేశాఖ మంత్రి దనసరి సీతక్క ని కలిసి నియోజకవర్గంలోని అంగన్వాడి కేంద్రాల దుస్థితిని వివరించారు. భవన సదుపాయాలు లేక అనేక ఆంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో లేదా తగిన సదుపాయాలు లేని ప్రదేశాల్లో కొనసాగుతున్నాయి. పిల్లల సంక్షేమానికి కావలసిన తగిన వసతులు లేవు. విద్యుత్ %ది% లైటింగ్: చాలా కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్ లేకపోవడం, తగిన వెలుతురు, ఫ్యాన్ వంటి సదుపాయాలు లేకపోవడం వల్ల పిల్లలు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ నీటి సదుపాయాలు: కొన్నిచోట్ల తాగునీటి సౌకర్యం లేకపోవడం వల్ల పిల్లలు, కార్యకర్తల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. టాయిలెట్ %ది% పారిశుద్ధ్య సమస్యలు: కొన్ని కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు లేదా మరమ్మతులు అవసరం, దీని వల్ల పరిశుభ్రత మరియు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వెంటనే ఈ సమస్యలని పరిష్కరించాలని కోరారుద.



## జేఎన్టీయూలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, మార్చి 25 (ప్రభాత ఉదయం) జేఎన్టీయూలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం జేఎన్టీయూలో నెలకొన్న పలు సమస్యల పైన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, సందీప్ లతో కలిసి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల హాస్టల్ లో మంచినీటి సమస్యలు మరియు మెస్ సమస్యలను, బి బి ఏ, ఎంబీఏ కోర్సులకు సంబంధించిన సమస్యలను అలాగే స్పోర్ట్స్ మెటీరియల్ పైన వీసీని కలవడం జరిగిందన్నారు. విసి గారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అలాగే యూనివర్సిటీలో ధర్నాలు చేయొద్దని సర్కులర్ జారీ చేసిన విధానం సరైనది కాదని విద్యార్థులకు సమస్యల మీద ప్రశ్నించే అవకాశాన్ని యూనివర్సిటీ వేదికల మీద తప్పకుండా కల్పించాలని విసి ని కోరితే రాజకీయపరమైన అంశాలు తప్ప విద్య రంగ సమస్యలపై ఆంక్షలు లేకుండా చూస్తామని చెప్పారని అన్నారు. యూనివర్సిటీకి సంబంధించిన అనేక అంశాలపై విసి తో మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏత్తరి రమేష్, రంజిత్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణ అందరి బాధ్యత

### శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు

శంషాబాద్,మార్చ్ 25( ప్రభాత ఉదయం) రంజాన్ సందర్భంగా ఇలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు సూచించారు. రంజాన్ ను పురస్కరించుకొని శంషాబాద్ ఆర్జిఐఏ ఇన్స్పెక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో మంగళవారం పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలు చాలా సున్నితమైనవని వీటిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం పోలీసులకు అందించాలని కోరారు. ప్రధానంగా రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. శంషాబాద్ ఓల్డ్ పోలీస్ స్టేషన్ నుండి ఈదిగా వరకు వెళ్లే రహదారిపై మామూలు రోజుల్లోనే ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని మాజీ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ ఏసీబీ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ మార్గాలలో ప్రత్యేకంగా పోలీసులను నియమించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇనిస్పెక్టర్ బాలరాజుతోపాటు మత పెద్దలు అలీ బాయ్. రఫీ ఖాదిరి.. ఇర్ఫాన్ ఖాన్. తాజ్ బాబా. ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పంటపొలంలో పడి వ్యక్తి మృతి



గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి25(ప్రభాత ఉదయం)ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి పంటపొలంలో పడి మృతి చెందిన సంఘటన ధరూర్ మండలంలోని కోతులగిద్ద గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ కే.శ్రీహరి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం తెల్లవారుజామున కోతుల గిద్ద గ్రామ శివారులో గల వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ధరూర్ పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా గద్వాలకు చెందిన దర్శెల్లి(33)గా గుర్తించారు. సంఘటన స్థలంలో మద్యం బాటిల్ లభించింది. మృతుడు మద్యం సేవించి, మూత్ర విసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు పంటపొలంలో పడి మృతి చెందినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీహరి తెలిపారు.

# పంట నష్టపోయిన రైతుల ఆదుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిస్తాం

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

కొత్తకోట, మార్చి 25(ప్రభాత ఉదయం) ఇటీవల కురిసిన అకాల వర్షం, వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన వరి పంటలను కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్ తో కలిసి పరిశీలించారు. వెంకట్ రాములు అనే వరి రైతు పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడి పంట నష్టాన్ని వివరాలు తెలుసుకున్నారు. సంకిరెడ్డిపల్లిలో మొత్తం ఎన్ని ఎకరాల్లో పంట డామేజ్ అయిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆరా తీయగా, వ్యవసాయ శాఖ సర్వే చేసిన ప్రకారం 170 ఎకరాల్లో



వడగండ్ల వానకు
నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న కలెక్టర్

పంట డామేజ్ అయిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వడగండ్లు, అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి పూర్తి వివరాలు నివేదిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ సందర్శన కొత్తకోట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్‌ను కలెక్టర్ సందర్శించారు. వేగంగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఇంకా మోడల్ హౌస్ నిర్మాణం ప్రారంభం కాని మండలాల్లో వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, హౌసింగ్ పీడీ పర్వతలు, డి ఈ విటోభా, ఉద్యాన శాఖ అధికారి అక్బర్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.




## రాజేంద్రనగర్ కోర్టులో న్యాయవాదుల కోర్టు బహిష్కరణ

రాజేంద్రనగర్,మార్చి 25(ప్రభాత ఉదయం) సంతోష్ నగర్ – న్యూమారుతినగర్ కాలనీలో న్యాయవాది ఇజ్రాయిల్ పై పాశవికంగా దాడి చేసి హత్య చేసిన హంతకున్ని కఠినంగా శిక్షించాలని న్యాయవాదులుకోరారు. మంగళవారం రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లును తెలంగాణ శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం విధులను బహిష్కరించి ధర్నా,నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... న్యాయవాదులపై జరిగే దాడులను అరికట్టేందుకు న్యాయ వాదుల పరిరక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లును తెలంగాణ శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాదగిరి.రామకృష్ణ గౌడ్,బిఎన్ చారి,సుధాకర్ రెడ్డి,మధుసూధన్ రెడ్డి,సిద్దేశ్వర్,మంక్యం,ఫిరోజాన్ తదితరులు పాల్గొన్నారు.

## పదేండ్లు పల్లెలను ధ్వంసం చేసి ఈరోజు నీతులా?

### కాంగ్రెస్ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి



కొత్తకోట, మార్చి 25(ప్రధాన ఉదయం) పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పల్లెలన్నీ ధ్వంసం చేసి బి.ఆర్.ఎస్ నాయకులు నీతులు వల్లించడం సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన విషయంలో మాట్లాడుతూ.. దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో గ్రామాలలో సిసి రోడ్లు మౌలిక సదుపాయాలతో పల్లెలు ప్రగతి వైపు నడుస్తున్నాయన్నారు. ఆనాడు మాజీ సర్పంచులు సొంత డబ్బులతో పల్లెల్లో అభివృద్ధి చేసిన మాజీ సర్పంచులకు ఒక్క పైసా ఇవ్వకుండా అధోగతి పాలు చేసి పదేళ్ల పల్లెల ప్రగతి పడకేసి సర్పంచులకు గోస చూపించిన గ్రామాలకు తాండలకు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా నరకం చూపించారని ఆయన ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు బిల్లులు యాదిలేకుండ మోసం చేసి అప్పుల పాలు చేసి ఆర్థికంగా ఇబ్బందుల పాలు చేసి చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ఈ నాయకులు ఆనాడు పదవులలో ఉండి ఈరోజు పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిరసనలు తెలపడం ప్రజలు అందరూ గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్ జె బోయోజ్,బీచుపల్లి యాదవ్,మేస్త్రి శ్రీనివాసులు,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,సలీం ఖాన్,జెసిపి రాము సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి25(ప్రభాత ఉదయం) మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలో ప్రజా రవాణాకు అనుగుణంగా ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి చాలా సార్లు ఆర్.టీ.సి సమస్యల పై వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ నెల 19వ తేదిన శాసనసభ సమావేశాల సందర్భంగా మరోసారి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మెరుగైన ఆర్.టీ.సి సేవలను అందించాలని కోరుతూ అవసరమైన చోట ఆర్.టీ.సి కొత్త బస్సు రూట్లను ప్రారంభించాలని, నిలిపివేసిన ఆర్.టీ.సి బస్సు రూట్లనూ పునరుద్ధరించాలని, అవసరమైన చోట్లలో కొత్త బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతిపత్రం అందజేసిన విషయం విధితమే... ఈ నేపథ్యంలో మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ఆర్.టీ.సి అధికారులు అన్ని శాఖ పరమైన సమీక్ష నిర్వహించి మల్కాజిగిరి మరియు అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఆర్.టీ.సి సేవలను మెరుగుపరచాలని, మల్కాజిగిరి నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలే ఎక్కువగా ఉన్నారని, వారు ప్రభుత్వ రవాణా సేవల పైనే ఆధారపడి ప్రయానిస్తుంటారని వీలయినంత త్వరగా సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పవిత్ర , కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్,తదితరులు ఉన్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న
మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

## ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

కొత్తకోట, మార్చి 25(ప్రభాత ఉదయం) ఆశ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆశ కార్యకర్తలు సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జె భాగ్య,మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల్లో హామీలు అమలు చేయాలని ధర్నా చేస్తే పోలీస్ ముందుగా ఆశ కార్యకర్తలను అరెస్టు చేయడం అన్యాయమని ఆరోపించారు. వాటికి నిరసనగా చౌరస్తాలో ఆశలు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18,000 నిర్ణయించే వరకు పోరాటం ఆగదని పోలీసుల అరెస్టులు నిర్బంధాలను పెట్టిన ఎదుర్కొంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మంజుల,పుష్ప, సంతోష,అర్చన, స్వాతి, రజిత, చంద్రకళ,వరలక్ష్మి, రాణి, భాగ్య, మంజుల, వెంకటేశ్వరమ్మ, శ్వేత,మహేశ్వరి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ హామీ ఏమైంది?

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి25(ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడవ హామీ ఏమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా లో ఆశాలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు రూ. 18000 ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మార్చి 24 న చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పిలుపు ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా 23 తేదీ నుంచే అర్ధ రాత్రి ఆశా వర్కర్లను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని, చివరికి ఆశా కార్యకర్తల కుటుంబ సభ్యులను వదలకుండా ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. చలో అసెంబ్లీ సందర్భంగా మహిళలు అని చూడకుండా కర్కశంగా వ్యవహరిస్తూ పురుష పోలీసులు అరెస్టు చేశారని విమర్శించారు. అరెస్టు చేసిన ఆశాలను సైతం కొన్ని చోట్ల పోలీసు స్టేషన్ కు తరలించకుండ వాహనాలలో నుంచి మధ్యలోనే ఆశాలని వదిలి వేశారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పోరాడుతున్న మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ప్రజలు కార్మికుల హక్కుల పరిరక్షణకు హామీగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం తన భూస్వామ్య విధానాలను కొనసాగిస్తూ ఉద్యమాలను నిరంకుశంగా అణచి వేస్తున్నదని విమర్శించారు. నేటి నిరసన కార్యక్రమాలు సైతం చేయకుండా పలు మండలాల్లో ఆశా వర్కర్లను అడ్డుకోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో అశాలకు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని లేని పక్షంలో దీర్ఘ




కాలం ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత ఉపాధ్యక్షులు నాగ ప్రమీల, ఆశాలు పద్మ,కవిత, శ్రీదేవి, రేణుక నరసింగమ్మ, సునీత, శ్వేత, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608